# బతుకమ్మ

24 మార్చి 2024


## లోపలి కమ్మల్లో..

కవర్ స్టోరీ



### హికికొమోరి... కొత్త మహమ్మారి

సమాజం నుంచి దూరమైపోతున్నాడు. ఒక్కడు మాత్రమే ఈ పరిస్థితిని ఎదుర్కోవడం లేదు. ఈ నిర్బంధ ఒంటరితనం కోట్లాదిమంది ఎంచుకుని తగిలించుకుంటున్న పంజరం. హికికొమోరి అనే ఓ జపనీస్ ట్రెండ్ ఆధారంగా, మహమ్మారిలా మారుతున్న ఒంటరితనం గురించి మాట్లాడుకునే ప్రయత్నమిది!


8



5 ముంబైలో మనోడు!



7 నయా మాల్

16 కథ..

24 జాయ సేనాపతి..

కార్‌వాన్ కబుర్లు



13


ఆత్మీయ వాక్యం

## రాట్నం మళ్లీ తిరుగుతుంది




మాదేశీయ సోదరులారా! ఇది ఏదియో చూచితిరా! (ఆ – ఆ. రాట్టము రాట్టము అని సభలో కేకలు). ఈ రాట్నమే భరత ఖండమునకు కామధేనువు. ఆర్యావర్త దేశమునకు కల్పవల్లి. హిందూ దేశమునకు చింతామణి. దీనిని వదులుకొనుట వలననే మనకు ఈ అభాగ్యము – ఈ అస్వస్థత – ఈ అస్వతంత్రత – ఈ ఆపత్పరంపర – మన పూర్వులకు అన్నం ఇచ్చినది ఇది. అంబరం ఇచ్చినది ఇది. అధిక సుఖం ఇచ్చినది ఇది. ఐశ్వర్యం ఇచ్చినది ఇది. ఆయుష్యం ఇచ్చినది ఇది. అక్కటా! దీనిని వదులుకొనుటచేతనే కదా! అన్నమునకు చేయి చాపవలసి వచ్చినది. గుడ్డకొకని అపేక్షింపవలసి వచ్చినది! ప్రధానములగు అన్న వస్త్రములకే, ఇంత దాస్యము – ఇంత దైన్యము – ఇంత పరాధీనత – గల మన బ్రదుకు లొక బ్రదుకులా? ఛీ! సిగ్గువిడిచి మొండిదేరి ఉండుటచేత గదా ఈ అధమాధమ స్థితిని మనము గ్రహించుకొన లేకుండ ఉన్నాము. మన పూర్వులు ఇట్టి నిర్భాగ్య స్థితిని అనుభవించి ఉండిరా? మన అభాగ్యదశకు మన అస్వతంత్ర స్థితికి వారి నిశ్శరీరాత్మలు ఎంత విలపించుచున్నవో? వారి ఏడ్పు మాన్పుటకైన మనము వారు పోయిన త్రోవను పోవతగదా? మనకు భగవంతుడు ఇచ్చిన ఈ చేతులెందులకు! ఇతరులకు నమస్కరించుటకేనా? ఇతరుల కాళ్లు పట్టుటకేనా? ఛీ! స్వదేశీయ కర్మాభివృద్ధికై వినియోగించని మన ఈ చేతులేల? మన పని మనము చేసికొనుట కంటె భాగ్యము లేదు. మన అన్నము ముతకదైనా సరే మనము తినవలయును. మన గుడ్డ మోటుదైనాసరే మనము ధరింపవలయును. స్వదేశీయపు సజ్జగంజి పరదేశీయ పరమాన్నము కంటె రుచ్యము. జన్మభూమిలోని జనపనార గోచి జర్మనీవారి సాలువుకంటె విలువగలది. అదిగాక ప్రపంచమునంతయు ముంచివైచిన కాశ్మీర రాంకవము లెక్కడివి? బళ్లారి కంబళ్లెక్కడివి? వారణాసీ వసనము లెక్కడివి? బ్రహ్మాపుర పీతాంబరము లెక్కడివి? సేలము పంచె లెక్కడివి? ఉప్పాడ పాము వీసము లెక్కడివి? ఆ కాలములో కాలచక్రము తిరిగినట్లు మన రాట్నములు తిరిగి ఉండలేదా? దాని దివ్యగానము పూర్వపశ్చిమార్ధగోళములందు పూర్తిగ వ్యాపింపలేదా? ఆ గానమునకు ఫ్రాన్సు చక్రవర్తులతోపాటు – ఆఫ్రికా నీగ్రోలు కూడ తలలూపలేదా? ఆహాహా! అట్టి సుదినములు గతించినవా? ఆభాగ్యం అడుగంటినదా? ఆ మంజుల గానమునకు మంగళపుటారతి అయినదా? ఆ రాట్నములు అంతరించినవా? లేదు. అంతరింప లేదు. తిరుగ రానున్నవి. వాని గానము కైలాస పర్వత గుహల నుండి కామొరిన్ (కన్యాకుమారి) అగ్రము వరకు తిరుగ గాలివలె వ్యాపింపనై ఉన్నది.

**● పానుగంటి లక్ష్మీనరసింహారావు 'సాక్షి' వ్యాసాలు** సంపుటి నుంచి (ఇప్పటివాళ్లు చదువుకోడానికి వీలుగా కొన్ని మార్పులు చేశాం)


ఈ సంచికపై మీ అభిప్రాయాలను మాకు తెలియజేయండి.

**పోస్టు ద్వారా**

**బతుకమ్మ, నమస్తే తెలంగాణ, 8-2-603/1/7,8,9, కృష్ణాపురం, రోడ్‌నంబర్.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.**

**ఈ-మెయిల్ :** sunmag@ntnews.com